# మౌలానా చిరస్మరణీయుడు

**వేంపల్లె, న్యూస్‌టుడే :** విద్యా రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టి విద్యారంగ అభివృద్ధికి కృషిచేసిన స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబుల్‌కలాం ఆజాద్ చిరస్మరణీయుడని ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ ఫైనాన్స్ అధికారి కెఎల్‌ఎన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ట్రిపుల్‌ఐటీలో ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అబుల్‌కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్య ఎలా ఉండాలన్న విషయమై ముందే గుర్తించిన మహోన్నతుడు కలామ్ అన్నారు. పేదరికంలో పుట్టి విద్యామంత్రి వరకు ఎదిగారని గుర్తుచేశారు. తెలుగు అధ్యాపకుడు అనీల్‌కుమార్ మాట్లాడుతూ.. అబుల్‌కలాం పాత్రికేయుడిగా స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారన్నారు. దేశంలో విద్యావిధానం గురించి ఏర్పాటుచేసిన వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులు పార్థసారధి, భానుప్రసాద్, మల్లికార్జున నాయక్, ప్రియాంక తదితరులకు నిర్వాహకులు బహుమతులు పంపిణీ చేశారు. ఫిజిక్స్ ప్రొఫెసర్ లక్ష్మి నరసప్ప, పాత క్యాంపస్ అకాడమిక్ కోఆర్డినేటరు వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.





**చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ట్రిపుల్‌ఐటీ ఫైనాన్స్ అధికారి కేఎల్‌ఎన్‌రెడ్డి..హాజరైన విద్యార్థులు**